జనగణనలో బీసీ కులాల గణన చేపట్టాలన్న డిమాండ్‌తో శంషాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ఏఐసిసి చైర్మన్, మాజీ ఎంపీ, ఎల్‌బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మధు యాష్కి గౌడ్. బీసీల జనాభా, సామాజిక–ఆర్థిక పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసేందుకు కులగణన అవసరమనే డిమాండ్‌తో ఈ సభ నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీఅధికార ప్రతినిధి దాము మహేందర్ యాదవ్, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
(విశ్వంభర, ఎల్బీనగర్)

పట్టభద్రులు తప్పకుండా ఓటు నమోదు చేసుకోవాలి

విశ్వంభర, హైదరాబాద్: రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ ఓటును వినియోగించుకోవాలంటే పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డా. కాచం సత్యనారాయణ తెలిపారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పేరు నమోదుకై గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ను నిర్వహించారు. అధ్యక్షులు డా. కాచం సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో పట్టభద్రుల ఎన్నికలలో ఓటు నమోదు చేసుకున్న ఈసారి కూడా ఓటు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. 01.11.2023 లోపు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలి అని సూచించారు. పాత ఓటు చెల్లదు అని కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. డిగ్రీ సర్టిఫికేట్ జిరాక్స్, ఆధార్, ఓటర్ కార్డు, ఫోటో ను అప్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. గడువు ముగిసేలోపు అర్హులందరూ నమోదు చేసుకోవాలని అన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్నగర్ ల ఎమ్మెల్సీ సురభి వాణిదేవి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గెలిచారని, కానీ ఎమ్మెల్సీగా సురభి వాణిదేవి ఎవరో చాలామందికి

తెలవదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, ప్రజల కోసం పనిచేసిన వారిని మేధావులు ఎన్నుకోవాలని సూచించారు. దాదాపు గత ఎన్నికల్లో 5,60,000 మంది ఓటర్లు ఉన్నారని , ఇప్పుడు వారి శాతం బాగా పెరగవచ్చు అని అన్నారు. ఈ ఆరు సంవత్సరాల్లో పట్టభద్రులు ఉత్తీర్ణత చాలా పెరిగారని, వారందరూ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రులు ఓటు నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్న ఎలక్షన్ కమిషన్ మాత్రం సిద్ధంగా లేనట్లు కనిపిస్తుందని అన్నారు. ఈ ఆరు సంవత్సరాలలో శాసనమండలిలో సమస్యలను ప్రస్తావించిన దాకలాలేదు. ఎమ్మెల్సీ వాణి దేవి పూర్తిస్థాయిలో చేయలేకపోయారని అన్నారు. దోపిడి, అన్యాయం ,అభివృద్ధిపై ఏనాడు కూడా వాణిదేవి మాట్లాడలేదని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడిన ఉద్యమకారులకు అండగా ఉండాలని పట్టభద్రులను కోరారు. మహబూబ్నగర్ జిల్లాలో ప్రతి గ్రామం, ప్రతి మండలాలలో ట్రేడ్ యూనియన్ నాయకులు ఉన్నారని, వారూ తలుచుకుంటే తెలంగాణ ఉద్యమకారులకు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఉద్యమ సమయంలో కూడా ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రత్యేకమైనదని, ఎల్బీనగర్ నియోజకవర్గం వల్లనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని అన్నారు. శ్రీకాంతాచారి బలిదానం వల్లనే తెలంగాణ ఆకాంక్ష నెరవేరింది అని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ సంక్షేమ ఫలాలు అందరికీ అందాలనే ఆకాంక్షతోటే 2014లో ఈ సంఘాన్ని స్థాపించడం జరిగిందన్నారు. ఉద్యమకారులకు ఈ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారణ గుర్తించి, వారికోసం పనిచేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఫ్యూచర్ సిటీలో వెయ్యి ఎకరాలు ఉద్యమకారుల కేటాయించాలని, 25000 పెన్షన్, ఉచిత బస్ పాసు, 250 గజాల స్థలం ఇంటి స్థలాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వ వైపు ఉందన్నారు. గత పాలకులు తెలంగాణ ఉద్యమకారులను విస్మరించారని, ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, బీరెల్లి వెంకట్ రెడ్డి, కొత్త రవికుమార్ గుప్తా , ఇరుగు శ్రీధర్, ఏదుకొండలు, నేలాంటి మధు, బుద్ధ ప్రవీణ్, సాగర్, జాహిద్ పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు పాల్గొన్నారు.

ఆస్పత్రి వద్ద పేదలకు అన్నదానం

విశ్వంభర, బంజారాహిల్స్ : బంజారాహిల్స్‌లో ఉన్న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, నవదీప ఫౌండేషన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రి వద్ద చికిత్స కోసం వచ్చిన పేద రోగులు, వారి కుటుంబ సభ్యులు, అవసరమైన వారికి సుమారు 300 మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ తెలిపారు . మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు, స్వచ్ఛంద సేవకులు తమను సంప్రదించాలని కోరారు. సమాజ సేవలో మరింత మంది భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి మరింత విస్తృతంగా సహాయం అందించగలమని ఆయన పేర్కొన్నారు.

సోలార్ విద్యుత్‌పై అవగాహన

విశ్వంభర, సరూర్ నగర్ : సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంపే లక్ష్యంగా టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకంపై మూడు రోజులుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఎస్ఈ లక్ష్మీనారాయణ, డీఈ ఆపరేషన్ ఫరహత్ అలీ, డీఈ టెక్నికల్ రాజారాంరెడ్డి, ఏడీఈ ఐసీఎస్సీ సుజాత తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పథకానికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ప్రయోజనాలు, అర్హత, సబ్సిడీ, అంచనాపై అవగాహన కల్పించారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈ ఫర్హత్ అలీ మాట్లాడుతూ.. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సేవ సేతు కార్యంపు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సోలార్ వెండర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెంపు

విశ్వంభర, సరూర్ నగర్ : మదర్‌డెయిరీ సబ్‌స్టేషన్‌లో ప్రస్తుతం ఉన్న 12.5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో ఆదివారం 16 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌తో లోవోల్టేజీ సమస్యకు చెక్ పెట్టడంతోపాటు నాణ్యమైన విద్యుత్ సఫరా చేయడానికి దోహదం చేస్తుందని అధికారులు తెలిపారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ 11కేవీ విజయనగర్ కాలనీ ఫీడరు, 11 కేవీ శివంహిల్స్ ఫీడరు, 11కేవీ వీరభద్రనగర్ ఫీడర్, 11కేవీ ప్యారడైజ్ విల్లాస్ ఫీడర్, 11కేవీ శివపార్వతి నుంనచి పెద్దంబర్‌పేట సెక్షన్ వరకు కవర్ చేస్తుందని చెప్పారు. పెంచిన ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యంతో లోడ్ నిర్వహణ మెరుగుపడడంతోపాటు, సరూర్‌నగర్ సర్కిల్ చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో విశ్వసనీయత కూడా పెరుగుతుందన్నారు.

చైతన్యపురి డివిజన్ లోని బాబు కాంప్లెక్స్ దగ్గర "కల్కి "డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివ ప్రకాష్ . ఈ కార్యక్రమంలో రవి యాదవ్,లక్ష్మాన్ లక్కీ,భాను, మధురకేష్,-వంశీ, నరేశ్,అసిఫ్ టోనీ, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.
(విశ్వంభర, చైతన్యపురి)

ఠాను నాయక్ నంగారా ఉత్సవాలను జయప్రదం చేయండి

శ్రీరామ్ నాయక్

విశ్వంభర, ఎల్బీనగర్ : ఠాను నాయక్ నంగారా ఉత్సవాలను జయప్రదం చేయాలి అని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ్ నాయక్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల హైదరాబాద్ లో 10,11 వ తేదీన జరిగే తెలంగాణా గిరిజన సంఘం 4వ రాష్ట్ర మహాసభలు ఫలక్ నామా రవీందర్ నాయక్ కాలనీ లో అక్టోబర్ 10 నా తెలంగాణా సాయుధ పోరాట యోధుడు ఠాను నాయక్ పేరుతో నంగారా ఉత్సవాలు జరుగుతుందని ఆ కార్యక్రమంలో రాష్ట్రము నలుమూలల నుండీ గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపు నిచ్చారు. ఆదివారం హైదరాబాద్ లోని నందనవ

నం కాలనీ లోని కమ్యూనిటీ భవనం లో జరిగిన తెలంగాణా గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా మహాసభ లో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసాడని అన్నారు. అర్హులైన గిరిజనులకు సంక్షేమ పథకాలు అందకుండా చేసి గిరిజనుల అభివృద్ధికి తూట్లు పెట్టాడు అని అన్నారు. అనంతరం తెలంగాణా గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కన్వీనర్ గా ఈశ్వర్ నాయక్, కో కన్వీనర్ లు గా మూడవత్ గోపి నాయక్, రామావత్ పాండు నాయక్, సువ్వాలిబాయి, అంజీ నాయక్, సుమన్ తో పాటు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడవత్ బాలు నాయక్,వృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి గోరెంకలా నర్సింహా,చందు నాయక్, శ్రీను ,బుజ్జి, ఔజా నాయక్ పాల్గొన్నారు.

హయత్‌నగర్ లేబర్ అడ్డా సమస్యకు పరిష్కారం

విశ్వంభర, హయత్ నగర్ : హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని లేబర్ అడ్డా వద్ద ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్థానిక కాలనీవాసులు, కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల కాలనీవాసులు మాట్లాడుతూ.. లేబర్ అడ్డా కారణంగా ప్రతిరోజూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రోడ్లపైనే మూత్రవిసర్జన చేయడం, పేకాట ఆడటం, రోడ్డు పక్కనే నిద్రించడం వంటి కారణాలతో ముఖ్యంగా మహిళలు, స్థానిక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ లేబర్ అడ్డాను మరో ప్రాంతానికి తరలించాలని ఎమ్మెల్యేను కోరారు.సుధీర్ రెడ్డి స్పందిస్తూ.. ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడే జీవనోపాధి పొందుతున్న కార్మికులకు కూడా ఇబ్బంది కలగకుండా సమస్యకు పరిష్కారం చూ

పుతామని తెలిపారు. రేడియో స్టేషన్ సమీపంలోని ఫుట్‌పాత్ ప్రాంతంలో కార్మికుల కోసం మూత్రశాలలు, తాగునీటి సౌకర్యం, విశ్రాంతి తీసుకునేందుకు షెడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీనికి కార్మికులు కూడా అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ భారాస పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్, గుత్త లక్ష్మారెడ్డి, దీపావళి శ్రీకాంత్ పలువురు కాలనీ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : బొమ్మగాని ప్రభాకర్

విశ్వంభర, హైదరాబాద్ : అర్హులైన గీత కార్మికులకు లైసెన్సులు, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సొసైటీలు రెన్యూవల్ కాలేదన్న సాకుతో పెన్షన్ అర్హుల దరఖాస్తును తిరస్కరించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని రాజ్ బహద్దూర్‌లో తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యనిర్వహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమం, వృత్తి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. సొసైటీలకు లైసెన్సుల కోసం రూ.1,000 కోట్ల నిధి కేటాయించాలని, గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి డి.జి. సాయిలుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గీత ఉత్పత్తిదారుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కో ఆర్డినేటింగ్ సెక్రటరీ బొమ్మగాని నాగభూషణం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియాను రూ.10లక్షలు, పెన్షన్ రూ.5వేలకు పెంచాలని కోరారు. కల్లు దుకాణాల సెక్యూరిటీ డిపాజిట్లు, కాంపౌండింగ్ ఫీజులు రద్దు చేయాలని, గీత కార్మికుల ప్రమాద బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అదే విధంగా తాటి, ఈత వానల పెంపుకు 10 ఎకరాల చొప్పున భూమి

కేటాయించాలని, కార్మికులకు సేఫ్టీ కిట్లు అందించాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో వృత్తి నిర్వహిస్తున్న గీత కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాడంతో పాటు ఈనెల 19.20 తేదీల్లో నిర్వహించనున్ను తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం 70 వార్షికోత్సవాల సందర్భంగా జెండాను ఆవిష్కరించాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవిఎల్, మారగోని ప్రవీణ్‌కుమార్‌గౌడ్, దూసరి శ్రీరాములు, చింతపల్లి పుల్లయ్య, తప్పెట్ల రాములు, బందం నాగేశ్వరరావు, బి.తిరుపతిగౌడ్, జె.ఆనంద్‌గౌడ్, మల్లని సుధాకర్‌గౌడ్, కనుకమామిడి శ్రీశైలంగౌడ్, జె.నాగార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శిల్పి కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

అధ్యక్షుడిగా ఆల్వాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సురేష్ రెడ్డి ఎన్నిక

విశ్వంభర, పెద్ద అంబర్‌పేట: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం పెద్ద అంబర్‌పేట పరిధిలోని శిల్పి కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం కాలనీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ సభ్యులంతా ఒకే తాటిపైకి వచ్చి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం విశేషం. కాగా ఈ నూతన కమిటీ వచ్చే మూడేళ్ల పాటు కొనసాగాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా బొమ్మిడిక అల్వాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దుబ్బాక సురేష్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా చౌదర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బండ శేఖర్ రెడ్డి, మేక మల్లారెడ్డి, చీఫ్ అడ్వైజర్లుగా పశ్య వీరారెడ్డి, గుదిబండ గోవింద రెడ్డిలు ఎన్నికయ్యారు. అలాగే కార్యదర్శులుగా తాటికొండ లింగారెడ్డి, జి. మల్లేష్ యాదవ్, జాయింట్ సెక్రటరీలుగా గోకుల వెంకటరెడ్డి, దేవరపల్లి నరసింహారెడ్డి, పాల్వాయి శేఖర్ రెడ్డి, ట్రెజరర్లుగా బి.నాగేశ్వరరావు, ఇరిగల నరసింహరెడ్డి ఎన్నికయ్యారు.
ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పోరెడ్డి మధుసూదన్ రెడ్డి, నాంపల్లి రామకృష్ణారెడ్డి, కారే శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా బత్తిని నరసింహ, దోర్నాల ధనంజయ్, కే. కలెందర్ రెడ్డి, రామస్వామి శ్రీకాంత్ రెడ్డి, కే. చెన్నారెడ్డి, బండ శశిధర్ రెడ్డి, కందికంటి రమేష్ రెడ్డి, మనోహర్ రెడ్డి, లింగమనేని పూర్ణచందర్, జి. సురేష్, సూర్యనారాయణ, సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, శిల్పి కాలనీ సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తామని తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సభ్యులందరి సహకారంతో ముందుకు సాగుతామని, కాలనీని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాలనీ వాసులందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

రిపోర్టర్లు కావలెను
V3 NEWS
ప్రజా విశ్వంభర
తెలుగు దిన పత్రిక
ప్రముఖ టీవీ ఛానల్, తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా రిపోర్టర్లు, కెమెరామెన్స్, వీడియో ఎడిటర్స్, న్యూస్ పేపర్ డిజైనర్స్, గ్రాఫిక్ డిజైనర్, సబ్-ఎడిటర్లు, యాంకర్స్, PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.
సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి × రోడ్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.
సెల్: 9441222429, 8885402108